క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని మోపాడు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొంటారన్నారు. అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

కొండపి: మండలంలోని నెన్నూరుపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య తెలిపారు. కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు హాజరవుతారని, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని గురువారం ఓ ప్రకటనలో సూచించారు.

ఆటోడ్రైవర్ దాతృత్వం



చలివేంద్రంను ప్రారంభిస్తున్న జీజేసీ ప్రిన్సిపాల్, దాత

పామూరు: ఆటోడ్రైవర్ దాతృత్వాన్ని చాటుకుంటూ ప్రభుత్వ ఉన్నతపాఠశాలవద్ద ఆటోలో మినరల్‌వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశాడు. ఈసందర్భంగా చలివేంద్రాన్ని గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి వెంకట రమణయ్య దాత కోడూరి ప్రభాకర్‌తో ప్రారంభించారు. అధ్యాపకులు దుర్గారావు, రాధిక, గుత్తి కొండలు, రమాంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై అంచనాకు న్యూట్రిషన్ డైట్ సర్వే

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండల కేంద్రంలో మే నెల 2వ తేదీ వరకు డైట్ న్యూట్రిషన్ మెజర్మెంట్ సర్వే నిర్వహిస్తున్నట్లు సీహెచ్ఓ పి.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల గృహాలను రెండు చొప్పున గుర్తించి వారి ఆహారపు అలవాట్లను 14 రోజులపాటు పర్యవేక్షిస్తామని చెప్పారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై అంచనా వేస్తామన్నారు.

ఆధార్ కేంద్రం తనిఖీ

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురం సచివాలయ, ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ జీవీ కృష్ణారావు గురువారం తనిఖీ చేశారు. సచివాలయంలోని సిబ్బంది విధి నిర్వహణ రికార్డులు, ప్రభుత్వ సర్వీసుల రికార్డులు పరిశీలించారు. ఆధార్ సెంటర్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సక్రమంగా నిర్వర్తించాలన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ.200

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం ఆలకూరపాడు, సాదువారిపాలెం, పాలేటిపాడు, జయవరం గ్రామాల రైతులు 1007 బేళ్లను వేలానికి ఉంచగా 978 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.161, సరాసరి ధర రూ.195.69 పలికింది. వేలంలో 17 మంది వ్యాపారులు పాల్గొన్నట్లు నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

సరుగుడు తోట దగ్ధం

కొండపి: మండలంలోని అనకర్లపూడి గ్రామ సమీపంలో సరుగుడు తోట అగ్నికి ఆహుతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పి.వేణు తన సరుగుడు తోట సమీపంలో చెత్త తగలబెడుతుండగా నిప్పు రవ్వలు ఎగసిపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. 5 ఎకరాల తోట కాలిపోవడంతో రైతుకు సుమారు రూ.2 లక్షలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక కేంద్రం అధికారి మురళీకృష్ణ చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం

టంగుటూరు: మండలంలోని ఆలకురపాడు సచివాలయం వద్ద సర్పంచ్ ఝాన్సీ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సాంబయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ వర్గాలకు
అండగా ఉంటా

- ఈద్గాల అభివృద్ధికి చర్యలు
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముస్లిం మైనార్టీ వర్గాలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం షాదీఖానా అభివృద్ధికి రూ.50 వేలు సొంత నిధులు కమిటీకి అందచేశారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అలీ మసీద్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని మసీద్ అభివృద్ధి, షాదీఖానాకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. న్యాయపరమైన సమస్యలు లేకుండా, వారికి అందచేసేందుకు మున్సిపాలిటీలో తీర్మానం చేయిస్తామన్నారు. ఈద్గా అభివృద్ధికి మున్సిపల్ నిధులు రూ.10లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ముస్లింలను రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తనకు ఎంతమంది వత్తిడిలు చేసిన గఫార్‌ను చైర్మన్‌గా చేశానన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు పెట్టినా చెప్పిన మాట ప్రకారం ప్రకారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తనను మున్సిపల్ చైర్మన్‌ను చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ నిధులతో ఈద్గా అభివృద్ధికి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్ షఫీ అజాద్, కో ఆప్షన్ సభ్యుడు ఖాజామొహిద్దీన్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

హనుమంతునిపాడు: పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ఎస్ హరిబాబుఅన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మీసేవా అర్జీలు, స్పందన అర్జీలు, పట్టాదార్ పాస్ పుస్తకాలకు వచ్చిన మ్యుటేషన్లు, భూముల ఆన్‌లైన్ తదితర దరఖాస్తులు పరిశీలించి పెండింగ్ లేకుండా చేయాలన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో త్వరితగతిన పూర్తిచేసి కొత్త గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించాలన్నారు. డీటీ కిషోర్ రెడ్డి, ఆర్ఐ లావణ్య, వీఆర్వోలు, సర్వేయర్ రమణయ్య పాల్గొన్నారు.

కోవిలంపాడులో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నేతలు

సీఎస్‌పురం(పీసీపల్లి): రంజాన్ పండుగను పురస్కరించుకొని కోవిలంపాడులోని ముస్లింలకు సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు యాదవ్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 1000 మంది ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, గోను చంద్రశేఖర రెడ్డి, బలబద్ర జాన్, ఖాశింపీరా, కురకుల అంజయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఇంటింటా సంక్షేమం



పెద్ద దాసళ్లపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నేతలు

హనుమంతునిపాడు: జగనన్న పాలనలోనే పేదలకు ఆర్థిక భరోసా లభించిందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మా నమ్మకం నీవే జగనన్న, మా భవిష్యత్ నీవే జగనన్న కార్యక్రమంలో భాగంగా పెద్ద దాసళ్లపల్లి, చిన్న దాసళ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. టీడీపీ హయాంలో జరిగిన అవినీతిని వివరించారు. సర్పంచ్ రాజమ్మ, రావి తిరపతరెడ్డి, మండల గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, దాసరిపల్లి సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసుదన్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, మూరక వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా చింతగుంపల్లిలో మేకల మాల్యాద్రి, కొండారెడ్డి, పెదయిర్లపాడులో ఓకేరెడ్డి, పీసీపల్లిలో బొర్రారెడ్డి, వెంగళాయపల్లిలో ఏరువ నరసింహం, శీలం సుదర్శనం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. అనంతరం స్వచ్ఛందంగా వారి ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అంటించారు.

ఎమ్మెల్యే బుర్రాను కలిసిన ఎమ్మెల్సీ



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

కనిగిరి రూరల్: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే బుర్రాను సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర నాయకుడు జాలిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జల తిరుపతిరెడ్డి, నియోజకవర్గ నాయకులు ఆవుల శ్రీనివాసులరెడ్డి, ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పల్నాటి సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి రాజమోహన్‌రెడ్డి, గుంటయ్య, ప్రసాద్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ జాబితాలోని అభ్యర్థులు, ఉద్యోగాలు పొందిన వారు ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీని కలిశారు.

అంగన్‌వాడీ పథకాలపై ప్రచారం చేయండి



మాట్లాడుతున్న సీడీపీఓ సరోజని

కనిగిరి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ప్రజలకు సత్వరం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్‌వాడీ అధికారులతో, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్క అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందచేయాలన్నారు. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాత్సల్య పథకాన్ని అర్హులందరికీ దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీడీపీఓ సి.సరోజని, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, గోవిందారెడ్డి, సిద్ధారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పైరెడ్డిపాలెంలో 'మా నమ్మకం నువ్వే జగన్'

పొన్నలూరు: మండలంలోని పైరెడ్డిపాలెం సచివాలయం పరిధిలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, మూలే కృష్ణారెడ్డి, కంటు కోటేశ్వరరావు, గృహసారథులు పాల్గొన్నారు.

ఫోన్ రిపేర్‌లో ఉచిత శిక్షణ

టంగుటూరు: గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, సెల్ ఫోన్ రిపేర్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఒంగోలు భాగ్యనగర్‌లో మే 11 నుంచి 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో ఉచిత భోజనం వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 9573363141, 8309915577ను సంప్రదించాలని కోరారు.

నత్తల కోటేశ్వరరావుకు పరామర్శ



కోటేశ్వరరావును పరామర్శిస్తున్న మాదాసి వెంకయ్య

టంగుటూరు: టంగుటూరు అంబేడ్కర్ నగర్‌కు చెందిన నత్తల క్రాంతి తండ్రి నత్తల కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య గురువారం పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు బొట్ల రామారావు, వల్లంరెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీ దేవరపల్లి వరుణ్, ఏకా ప్రభాకర్, మన్నం హరిబాబు, మస్తాన్‌బాబు, డేవిడ్ పాల్గొన్నారు.

వరాహ లక్ష్మీనరసింహస్వామికి చందనోత్సవం

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 23వ తేదీ ఆదివారం అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి చందనోత్సవం, లక్ష తులసి దళ నామార్చన, ప్రత్యేక పుష్పాలంకరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించండి

- డ్వామా పీడీ శీనారెడ్డి



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ హరిబాబు

జరుగుమల్లి(సింగరాయకొండ): వేసవిలో జాబ్ కార్డుదారులకు ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని డ్వామా పీడీ కె.శీనారెడ్డి అధికారులను ఆదేశించారు. జరుగుమల్లి మండలంలోని చింతలపాలెం గ్రామ పరిధిలో ఉపాధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. మస్టర్లు పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. కూలీలకు రోజూ రూ.272 వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఓ నాగరాజుకు సూచించారు. సర్పంచ్ వి.హరిబాబు, ఈసీ యు.నరసింహరావు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.